క్లుప్తంగా

గణనాథుడికి ఎమ్మెల్యే పూజలు


ఎమ్మెల్యే కాలె యాదయ్యను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

శంకర్‌పల్లి: మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణపతి మండలాలను ఎమ్మెల్యే కాలె యాదయ్య సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీల సభ్యును ఆయన్ను సన్మానించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, గుడిమల్కాపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, వాసుదేవ్ కన్నా, చంద్రయ్య, శివ పాల్గొన్నారు.

టీపీసీఎస్ మండల కార్యదర్శిగా విఠలయ్య

షాబాద్: తెలంగాణ ప్రజా చైతన్య సమితి(టీపీసీఎస్) మండల కార్యదర్శిగా విఠలయ్యను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ నర్సింహులు వెల్లడించారు. ఈ మేరకు ఆయన విఠలయ్యకు శుక్రవారం మండల కేంద్రంలో నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, రవి, రమేశ్ తదితరులున్నారు.

మాజీ సర్పంచ్ మృతి


హన్మంత్‌రెడ్డి(ఫైల్)

మొయినాబాద్: కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు, శ్రీరాంనగర్ మాజీ సర్పంచ్ సిడిగిద్దె హన్మంత్‌రెడ్డి(69) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన 1984 నుంచి 1995 వరకు శ్రీరాంనగర్ సర్పంచ్‌గా పనిచేశారు. 1992 నుంచి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, ఎంపీటీసీ సభ్యుడు రాంరెడ్డి తదితరులు శుక్రవారం ఆయన భౌతికకాయానికి నివాళి అర్పించారు. శ్రీరాంనగర్‌లో మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కేశంపేట: మండల పరిధిలోని సంగెంలో చాకలి కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె నిరుపేద కుటుంబం కావడంతో ప్రసూన్ కన్‌స్ట్రక్షన్ యజమాని యెన్నం గోపాల్‌రెడ్డి, గ్రామానికి చెందిన యెన్నం రఘుపతిరెడ్డి రూ.10వేల చొప్పున రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమలో పుండరీకం గౌడ్, జంగయ్య, కుమార్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో విధులు నిర్వహిస్తేనే గుర్తింపు

కొత్తూరు: ఉపాధ్యాయులు ఇష్టంతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఎంపీటీసీ మాజీ సభ్యురాలు అనురాధ అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కె.భాగ్యమ్మ షాద్‌నగర్ జెడ్పీహెచ్ఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆమెను పాఠశాలలో శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అనంతరం అనురాధ మాట్లాడుతూ.. హెచ్ఎం భాగ్యమ్మ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సహోద్యోగలతో కలిసి ప్రత్యేక ప్రణాళికతో తరగతులు నిర్వహించాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదారం కృష్ణ, వీరమోని శ్రీను, శ్రీశైలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చేవెళ్ల: పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని చేవెళ్ల కోర్టు సీనియర్ అడ్వకేట్ కృష్ణగౌడ్, చేవెళ్ల ట్రాఫిక్ ఎస్ఐ విఠల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల వద్ద శుక్రవారం కందవాడకు చెందిన రాయిని శ్రీనివాస్ తన కొడుకు రిత్విక్ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల వారణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరీక్షణకు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాకేశ్‌కుమార్, డీన్ బి.శేఖర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెను పదిలంగా చూసుకోవాలి

కార్డియాలజిస్టు చందూలాల్‌రాథోడ్

షాద్‌నగర్‌రూరల్: మనం గుండెను పదిలంగా చూసుకుంటే అది మనల్ని కాపాడుతుందని కార్డియాలజిస్టు డాక్టర్ చందూలాల్‌రాథోడ్ అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జనని చిన్న పిల్లల ఆసుపత్రిలో విజయ ఆసుపత్రి ఆధ్వర్యంలో గుండె సంబంధిత ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 600 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యమేల..?

- భూ రికార్డులకు భద్రత కరువు
- వస్త్రాల్లో చుట్టిపెట్టడంతో పాడువుతున్న ప్రతులు
- స్కాన్ చేసి భద్రపరచాలని విన్నవిస్తున్న రైతులు


కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరిచిన రికార్డులు

కొత్తూరు: కొత్తూరుకు చెందిన ఓ రైతు ఇటీవల తన పొలాన్ని విక్రయించాలని హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారితో ఒప్పందం చేసుకున్నాడు. ఆ రైతు తన పొలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా అందులో ఖాస్రా రికార్డు ప్రతులు లేవు. అప్పటికే చిరిగింది కాబట్టి ఎండర్స్‌మెంట్ కాపీ చేతిలో పెట్టారు.

కంప్యూటరైజ్డ్ చేస్తేనే పరిష్కారం

ప్రస్తుతం సాంకేతికత అన్ని రంగాల్లో కొత్త పుంతలు తొక్కుతోంది. ఇప్పటికే ప్రైవేట్ సంస్థలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు తమ పరిధిలోని పాత రికార్డులను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో భద్రపర్చుతున్నారు. దీంతో ప్రజలు, రైతులు ఆయా రికార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే నిమిషాల వ్యవధిలోనే వారికి అందించే అవకాశం ఉంది. మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో విలువైన పొలాలకు సంబంధించిన ఏళ్లనాటి రికార్డులను పిచ్చికాగితాల్లా పేర్చుతున్నారు. బట్టల్లో చుట్టి బెంచీలు, కట్టెల స్టాండ్లు, కుర్చీలపై నిల్వచేస్తున్నారు. రికార్డులు అవసరమైన ప్రతీసారి కట్టల్లో నుంచి కాగితాలను వెతుకుతుండడంతో ఆ ప్రతులు చిరుగుతున్నాయి. చిరిగిన అసలు ప్రతులను సిబ్బంది అంతగా పట్టించుకోకపోవడంతో ముక్కలు, ముక్కలుగా విడిపోయి బయటకు చేరుతున్నాయి.

చిరిగిపోతున్న ప్రతులు

తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డులను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో భద్రపరచడం లేదు. దీంతో ఇప్పటికే ఎన్నో విలువైన రికార్డులు చిరిగిపోయాయి. మరికొన్నింటి రికార్డులు కార్యాలయం నుంచే మాయమయ్యాయి. ఉన్న రికార్డులను అవసరం ఉన్న ప్రతీసారి సిబ్బంది కట్టల్లో నుంచి తీసి జిరాక్స్‌లు తీయిస్తుండడంతో అవి కూడా చిరిగిపోతున్నాయి.

స్కాన్ తప్పనిసరి



ఇప్పటికైనా తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న పాత రికార్డులను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో భద్రపరచాలి. పబ్లిక్ డొమైన్‌లో కాకుండా అఫీషియల్ సైట్‌లో భద్రపరిస్తే రైతులు, భూ యాజమానులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. దరఖాస్తు చేసుకుంటే వెంటనే రికార్డులు ఇచ్చే అవకాశం ఉంటుంది.

– నాగరాజుచారి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కొత్తూరు

ఆన్‌లైన్‌లో లేవు



ధరణి ప్రారంభానికి ముందు అధికారుల సూచన మేరకు పొలాలకు సంబంధించిన కొన్ని రికార్డులను స్కాన్ చేశాం. ప్రస్తుతం ధరణి వెబ్‌సైట్‌లో ఆర్ఓఆర్, పహణీల కోసం దరఖాస్తు చేసుకుంటే ఇస్తున్నాం. పాత రికార్డుల వివరాలు స్కాన్‌చేసి ఆన్‌లైన్‌లో పొందుపర్చలేదు. పూర్తి వివరాలు రికార్డుల నిర్వాహణ చూసే అధికారులకు తెలుస్తుంది.

– జానకి, తహసీల్దార్, కొత్తూరు

పల్లెలకు బీటీ.. గల్లీలకు సీసీ రోడ్లు


ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పీర్జాపూర్ గ్రామస్తులు

- గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు: పల్లెలను కలుపుతూ బీటీ రోడ్లు.. అంతర్గతంగా సీసీ రోడ్లు వేసిన ఘతన బీఆర్ఎస్ పార్టీదే అని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లేడ్ చౌదరిగూడ మండలం పీర్జాపూర్‌లో సీసీ రోడ్డు, యూజీడీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు గులాబీగూటికి చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పటిష్టతకు కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, నాయకులు రాములు, దూలయ్య, ముస్తఫా, రామచంద్రయ్య, గోపాల్ రెడ్డి, రమేశ్, జాహంగీర్, కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌యాదవ్


గ్యారెంటీ స్కీంలపై ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్: తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ గ్యారెంటీ పథకాల పై ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ.. ఇటీవల పార్టీ ప్రకటించిన ఆరు పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పమ్మ, చంద్రకళ, వెంకటయ్యగౌడ్, శేఖర్, శ్రీకాంత్‌గౌడ్, నవీన్, అంజయ్య, మల్లేశ్, శంకర్, ఫిరోజ్‌ఖాన్, బాలయ్య, మధు, యాదయ్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను జయప్రదం చేద్దాం

ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు రాంచందర్



ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ సభ్యులు

మొయినాబాద్ రూరల్: నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన పండుగల సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు సి.రాంచందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని అమ్డాపూర్‌లో సంఘం సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న నిర్వహించే విగ్రహావిష్కరణకు సంఘం నాయకులు. మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు యాదయ్య, ప్రభాకర్, భిక్షపతి, మల్లేశ్, కృష్ణ, రమేశ్, మహేందర్, రమేశ్, నర్సింహులు, గోపాల్, పాండు, శ్రీనివాస్, కనక మామిడి మల్లేశ్, సుధాకర్, వెంకటేశ్, శ్రావణ్‌కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

'ఆశ'లకు కనీసం వేతనం ఇవ్వండి

ముదిరాజ్ సంఘం నేత రాములు


బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కొందుర్గు: వ్యవసాయ కూలీలకు ఇచ్చేంత పారితోషకం కూడా ఆశ కార్యకర్తలకు ఇవ్వకుంటే వారు ఎలా సేవలందించాలని ముదిరాజ్ సంఘం నేత అంచ రాములు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమ డిమాండ్ల సాధనకు ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి రూ.18వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన వారికి వాటర్ బాటిల్స్, బిస్కట్ ప్యాకెట్లు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఎల్లయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య


బిక్షాటన చేస్తున్న నాయకులు, అంగన్వాడీలు

కొందుర్గు: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె 19 రోజులకు చేరింది. ఈ సమ్మెకు శుక్రవారం సీపీఎం, సీపీఐ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం నేటికైనా స్పందించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మండల కేంద్రంలో బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి గోపాల్ అంగన్‌వాడీ కార్యకర్తలు సువర్ణ, ప్రమీల, రజియా, మనెమ్మ రమాదేవి, లింగమ్మ, భాగ్య, భారతమ్మ, శ్రీలత, శారద, ఎల్లమ్మ పాల్గొన్నారు.

డీఎస్‌పీతో ప్రజాపాలన

పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు రాకేశ్

కేశంపేట: ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్‌పీ)తోనే ప్రజాపాలన సాధ్యమని పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు రాకేశ్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాకేశ్ అన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జి రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం కొండారెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే డీఎస్‌పీతోనే సాధ్యమన్నారు. ఇంటింటి ప్రచారంతో ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. మల్లేశ్, శివ, మహిపాల్, అంజి, రవి, నరేశ్, కృష్ణ, విష్ణు, శ్రీకాంత్, పురుషో త్తం, అనంద్, మహేశ్, తిరుపతి, కుమార్, రాజు పాల్గొన్నారు.

కూరగాయ విత్తనాల పంపిణీ

షాబాద్: సేంద్రియ పద్ధతులల్లో రైతులు కూరగాయల సాగు చేపట్టాలని వెల్స్‌పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దవేడులో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి వారు రైతులకు కూరగాయల విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, గ్రామస్తులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల పరిశోధన అభినందనీయం

కేఎల్ వర్సిటీ చైర్మన్ సత్యనారాయణ


విద్యార్థులతో చైర్మన్ కోనేరు సత్యనారాయణ దంపతులు

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు ప్రయోగాల దిశగా అడుగులు వేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయని కేఎల్ యూనివర్సిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేఎల్ యూనివర్సిటీలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థుల కేఎల్ షాట్ శాటిలైట్ ప్రయోగం సక్సెస్ అవ్వడంతో రాకెట్ ప్రయోగాలు మొదటుపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన శాటిలైట్‌ను సత్యనారాయణ దంపతులు నింగిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.శరత్‌కుమార్, వర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచన లత, వైస్ చైర్మన్ రాజాహరిన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థ సారథివర్మ, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, వెంకట్రాం, సుబ్బారావు, డీన్‌లు, అధ్యాపకులు, శ్రీ కావ్య, డాక్టర్ సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆధార్' అప్‌డేట్‌కు అవస్థలు

- తెల్లవారుజామునుంచే పడిగాపులు
- టోకెన్లు దొరక్క ఇబ్బంది పడుతున్న చంటిపిల్లల తల్లులు, వృద్ధులు


చేవెళ్ల టీజీవీబీ వద్ద పడిగాపులుకాస్తున్న ప్రజలు

చేవెళ్ల: ఆధార్ కార్డు అప్‌డేట్‌కోసం ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్(టీజీవీబీ) వద్ద శుక్రవారం ఆధార్ అప్‌డేట్‌కు వచ్చిన ప్రజలు తంటాలు పడ్డారు. మండల కేంద్రంలో ఉన్న ఒక్క సెంటర్ టీజీవీబీలో ఉండడంతో వారు కేవలం 20 నుంచి 30 మందికి టోకెన్లు ఇస్తున్నారు. దీంతో రోజు ప్రజలు బ్యాంకు వద్దకు వచ్చి టోకెన్లు దొరక్క వెనుదిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండలాల వారీగా ఆధార్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నిమజ్జనం.. శోభాయమానం


షాబాద్: హైతాబాద్‌లో రూ.2.05లక్షలకు సొంతం చేసుకున్న కుమార్


షాబాద్: రెండో లడ్డూను రూ.1.05లక్షలకు కైవసం చేసుకున్న మహేందర్‌రెడ్డి

గంగమ్మ ఒడికి చేరిన గణపతి ● వేలంలో లక్షలు పలికిన లడ్డూలు


మొయినాబాద్‌రూరల్: రూ.2.60 లక్షలకు జీవన్ గూడలో లడ్డూను కైవసం చేసుకున్న జగన్


షాద్‌నగర్‌రూరల్: గుడ్డుకు లడ్డూ అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో గణనాథుడు గంగ ఒడికి చేరాడు. ఈ సందర్భంగా భక్తులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు నిమజ్జనం కొనసాగింది. ఈ సందర్భంగా పలు చోట్ల నిర్వహించిన లడ్డూ వేలాల్లో భక్తులు వేలాది పాల్గొని లడ్డూను దక్కించుకున్నారు. నిమజ్జనం సందర్భంగ యువత తీన్మార్ డ్యాన్సులు, భజన పాటలు ఆకట్టుకున్నాయి.

సందడిగా లడ్డూ వేలం

- న్యూసిటీ కాలనీలో మాజీ వైస్ ఎంపీపీ, బీఎస్ఆర్ టౌన్‌షిప్ అధినేత బసిరెడ్డి నరేందర్‌రెడ్డి పెద్ద లడ్డూను రూ.2.22లక్షలకు, చిన్న లడ్డూను ఆకారపు అశోక్ రూ.91వేలకు, కలషాన్ని రూ.31వేలకు ఎల్కుర్తి నాగరాజు, స్వామి వారి వస్త్రాలను రూ.26వేలకు ఎల్కుర్తి నారాయణ దక్కించుకున్నారు.
- శ్రీనగర్ కాలనీలో కౌన్సిలర్ ప్రేమలత, యుగేందర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డూను బీఆర్ఎస్ నేత గుడ్డు యాదవ్, చిన్న లడ్డూను హైదరాబాద్‌కు చెందిన శైలేందర్ రూ.1.21లక్షలకు, కలషాన్ని ఆర్మీ విశ్రాంత ఉద్యోగి వీరేశమప్ప రూ.77,777లకు, శాలువాను స్వగృహ స్వీట్ యజమాని సతీష్ రూ.17వేలకు దక్కించుకున్నారు.
- చటాన్‌పల్లిలో నిర్వహించిన వేలంలో ప్యారడైజ్ హోటల్ యజమాని మహ్మద్ యాకుబ్‌పాషా రూ.1.70వేలకు కైవసం చేసుకున్నారు.

షాద్‌నగర్‌రూరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని శ్రీనగర్ కాలనీ గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని గురువారంరాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో రాధాకృష్ణయాదవ్(గుడ్డు) రూ.2లక్షలకు లడ్డూను దక్కించుకున్నాడు. శైలేందర్ మిత్రబృందం రూ.1.21లక్షలకు చిన్న లడ్డూను కైవసం చేసుకున్నారు. గణనాథుని ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ రాధాకృష్ణయాదవ్(గుడ్డు)కు లడ్డూ అందజేశారు.

- ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడలో లడ్డూ రికార్డు ధర పలికింది. మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి రూ.2.25లక్షలకు లడ్డూ దక్కించుకున్నాడు.
- పట్టణంలోని శివ మారుతీ గీతా అయ్యప్ప మందిరంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని లడ్డూను నాగదారి ప్రభు 1.30లక్షలకు కైవసం చేసుకున్నారు.
- మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూను వార్డు సభ్యులు రాజు, యాదయ్య రూ.1.50లక్షలకు
- హనుమాన్ ఆలయంలో లడ్డూను అంబటి సత్యనారాయణ రూ.95వేలకు కైవసం చేసుకున్నాడు.

షాబాద్: మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద గురువారం రాత్రి నిర్వహించిన వేలం పోటాపోటీగా సాగింది. ఈ వేలంలో ముద్దెంగూడ ఎంపీటీసీ సభ్యుడు కుమ్మరి చెన్నయ్య రూ.13.50లక్షలకు కైవసం చేసుకున్నారు.


షాద్‌నగర్: న్యూసిటీ కాలనీలో లడ్డూను కైవసం చేసుకున్న బసిరెడ్డి నరేందర్‌రెడ్డి


షాద్‌నగర్‌రూరల్: లింగారెడ్డిగూడలో చల్లావెంకటేశ్వర్‌రెడ్డి


లడ్డూ కైవసం చేసుకున్న ఎంపీటీసీ చెన్నయ్య


షాద్‌నగర్‌రూరల్: శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో నాగదారిప్రభు దంపతులు